LVPEI
So that all may see
L V Prasad Eye Institute

నవంబర్ 2016

# అనుభవం...

## మరిచిపోలేని కరచాలనం





ఆగ్రాకు చెందిన డా మయాంక్ మహాజన్ ప్రస్తుతం తెలంగాణా నాగర్‌కర్నూల్ జిల్లా తూడుకుర్తి గ్రామంలోని కుచ్చకుల్ల రామచంద్రారెడ్డి ఐ సెంటర్లో ఉన్న ఫెల్లో డాక్టర్లలో ఒకరు. ఇప్పటివరకూ ఆయనకు ఈ కేంద్రంలో అత్యంత మరవరాని అనుభవం: “నేను ఒక చెవిటి-మూగ స్త్రీకి ఆమె రెండు కళ్ళల్లో చూపును ఆవరోధిస్తున్న, మందమైన ద్విపార్శ్వ శుక్లాలకు శస్త్రచికిత్స చేసాను. ఆమెకు శస్త్రచికిత్స చేస్తున్నామని అర్థం చేయడానికి చాలా అవస్థపడ్డాము-సైగలు ఒకటే మార్గం! శస్త్రచికిత్స సునాయాసంగా జరిగింది. ఆమెను మరుసటిరోజు ఇంటికి పంపాము. వారం తరువాత, క్రమబద్ధంగా చేసే ఫాలో-అప్ లో ఆమెను పరీక్ష చేసాను. నా చెయ్యి పట్టుకుని ఆమె కన్నీరు కార్చింది - బహుశా తన ఆనందాన్ని వ్యక్తం చేయడానికి ఆమెకు అదొక్కటే మార్గమేమో! అది నిజంగా మరచిపోలేని కరచాలనం!”

## పునరుద్ధరించిన ఆత్మవిశ్వాసం



61 ఏళ్ల సలన్ బాగే ఒడిషా రాజ్గంగపూర్‌లోని ఓసీఎల్ ఐ సెంటర్‌కు మొట్టమొదటిసారి వచ్చినప్పుడు, నిస్పృహచెంది ఉండటమేకాక తన కుటుంబ భవిష్యత్తు గురించి ఆందోళన పడుతున్నాడు. అతనికి ఒక చిన్న దుకాణం ఉన్నది. కుటుంబానికి అతను ఏకైక సంపాదనపరుడు. కానీ ఆప్టిక్ అట్రోఫీ (కంటి నరాలకు హాని) వలన పునరుద్ధరించలేని దృష్టి హాని జరిగింది.

సవివరంగా కంటి పరీక్ష చేసిన తరువాత, అతనిని కేంద్రంలోని దృష్టి పునరావాస విభాగానికి పంపించారు. అక్కడ అతనికి దైనందిన జీవితం, చలనత సంబంధించిన నైపుణ్యాలు మరియు మనీ ఐడెంటిఫయర్ ఉపయోగంలో శిక్షణనిచ్చారు. దీని ఫలితంగా అతను తిరిగి తన దుకాణంలో కొడుకు సహాయంతో పని చేసుకోగలుగుతున్నాడు. తన తెల్లటి కర్ర సహాయంతో స్వతంత్రంగా తిరగగలనన్న విశ్వాసంతో తన చివరి ఫాలో-అప్ కోసం కేంద్రానికి ఒంటరిగా రాగలిగాడు. తిరిగివచ్చిన ఆత్మవిశ్వాసం అతని జీవితంలో ఆనందాన్ని తిరిగి తీసుకువచ్చింది.

ప్రియమైన డా ప్రవీణ్ కృష్ణగారూ

మా అమ్మగారు, కస్తూరి బతేనాకు అందించిన అద్భుతమైన సేవకు మీకు, మీ బృందానికి నా కృత...తలు తెలుపుకుంటున్నాను. ఆమె రెండు కళ్ళల్లో శుక్లాలు ఉన్నాయని గుర్తించినప్పుడు ఆవిడ భయపడ్డారు. కానీ ఆమె భయాలను తెలుసుకోవడంలో మీరు ఆసక్తి చూపి, విషయాలను వివరించడానికి సమయం వెచ్చించి, శస్త్రచికిత్స చేయించుకోవడానికి ఆమెకు ధైర్యాన్ని ఇచ్చారు. పని ఒత్తిడిలో ఉన్నాగానీ, ఆవిడ సందేహాలను తీర్చడానికి మీరు సమయాన్నిచ్చారు.

-ఆరాధనా బతేనా

‘5వ దశ’లో ఉన్న ఆర్‌ఓపీ చికిత్సకోసం నేను మా బాబును ఎల్విపిఇఐ, హైదరాబాద్‌కు తీసుకువెళ్ళాను. అక్కడ మేము 7 రోజులున్నాము. ఆసుపత్రిలో చేరడానికి, డాక్టర్లతో మాట్లాడటానికి, లాబొరేటరీ పరీక్షలతోపాటు ఆర్థిక రాయితీలలో కూడా శ్రీ వి ప్రసాదరావు మాకు చాలా సహకారాన్ని అందించారు. ఇక్కడ డాక్టర్లకు, నర్సులకు, సిబ్బందికి, సోదరభావంతో సహాయపడిన శ్రీ ప్రసాద్ గారికి నా కృతజ్ఞతలు. అల్లా ఆయనకు మంచి ఆరోగ్యం, సుధీర్ఘ జీవితం, సంపదలనివ్వాలని ప్రార్థిస్తున్నాను.

-మొషారఫ్ హుస్సేన్, ఢాకా, బంగ్లాదేశ్